సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా
శనివారం । 27 । మే । 2023



## చీనీ టన్ను రూ.37 వేలు

అనంతపురం మార్కెట్‌యార్డులో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.37 వేలు పలికాయి. మార్కెట్‌కు 711 టన్నుల కాయలు అమ్మకానికి వచ్చాయి.



## పడిలేచిన కెరటం.. రామయ్య!

చదవాలన్న పట్టుదల ఉంటే చాలు ఉన్నత స్థాయికి చేరవచ్చని కళ్యాణదుర్గం కేవీకే శాస్త్రవేత్త మొగళి రామయ్య నిరూపించారు. అనమాన ప్రతిభతో గుర్తింపు పొందారు. 10లో

గరిష్టం/కనిష్టం
39.9°/22.6°

జిల్లాలో శుక్రవారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉక్కపోత, వడగాల్పుల తీవ్రత అధికంగానే ఉంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఒకట్రెండు చోట్ల తేలికపాటి వర్షం కురిసింది.

## న్యూస్‌రీల్

### ఐదు రోజుల్లో వర్షాలు



బుక్కరాయసముద్రం: జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. తేలికటపాటి నుంచి 3.0 8.0 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కావచ్చని రేకులకుంటలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సహదేవరెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త అశోక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 37.6–38.7, రాత్రి ఉష్ణోగ్రతలు 25.6–26.6 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదు కావచ్చని పేర్కొన్నారు. గాలిలో తేమ శాతం ఉదయం 59–65, మధ్యాహ్నం 27–31గా నమోదు అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

### రైతు కుటుంబానికి ఆర్థిక సాయం



బయారెడ్డి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: అప్పుల బాధ తాళలేక గత జనవరిలో ఆత్మహత్య చేసుకున్న చల్లా బయారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది. రూ.7 లక్షల పరిహారం విడుదల చేసింది. దీంతో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి బయారెడ్డి స్వగ్రామమైన యర్రవంకలవారిపల్లి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.7లక్షలకు సంబంధించిన చెక్కు అందజేశారు. ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, జిల్లా అగ్రి అడ్వయిజరీ బోర్డ్ చైర్మన్ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

### పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీలు

- 122 మందికి స్థానాలు కేటాయించిన ఎస్పీ మాధవరెడ్డి



మహిళా కానిస్టేబుల్‌కు బదిలీ ఉత్తర్వులు అందిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

కొత్తచెరువు: పోలీసు కానిస్టేబుళ్ల బదిలీ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఎస్పీ మాధవరెడ్డి కానిస్టేబుళ్లకు స్థానాలు కేటాయించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న 122 మంది కానిస్టేబుళ్లకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాధవరెడ్డి ఒక్కో కానిస్టేబుల్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. కుటుంబ వివరాలు, పిల్లల చదువులు, ఆరోగ్య సమస్యలు ఆరా తీసి వారు కోరుతున్న ప్రాంతాలకు బదిలీ చేశారు. అలాగే స్పౌజ్ కోటాకు ప్రాధాన్యత కల్పించి ఖాళీలు భర్తీ చేశారు. దీంతో పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఏఎస్పీ రామకృష్ణప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ రవీందర్ రెడ్డి, సీసీ రాఘవేంద్ర, ఏఆర్ అడ్మిన్ టైటాస్, క్లర్క్ మస్తాన్, లీగల్ అడ్వయిజర్ సాయినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఎదురుచూపులు

పెళ్లి సంబంధం కుదరడం ఇప్పుడు పెద్ద సవాలుగా మారింది. పరిచయ వేదికలు, పేరయ్యలు, బంధువర్గమంతా గాలించినా సరైన జోడీ కుదరక నానా తంటాలు పడుతున్నారు. అమ్మాయికి గరిష్టంగా 25 ఏళ్లకైనా కావాల్సిన పెళ్లి వాయిదాల పర్వంతో 30 దాటుతోంది. లేటు మ్యారేజీల వల్ల లేనిపోని సమస్యలు తలెత్తుతున్నాయి. ఈడూ జోడు కుదిరి పాతికేళ్ల వయసు దాటకుండా పెళ్లి యితే ఆరోగ్య వంతులైన పిల్లలు పుడతారు. కానీ అబ్బాయికి 35, అమ్మాయికి 30 దాటాక పిల్లలు కనడం అతి పెద్ద ఇబ్బంది అయ్యింది.

- సంబంధం అంటే సవాలే..
- రకరకాల కారణాలతో పెళ్లిళ్లు జాప్యం
- లేటు మ్యారేజీలతో జంటల్లో కొత్త సమస్యలు
- కుటుంబాల్లో చదువులు, జాతకాలు, ఆస్తులు కీలకపాత్ర
- లేటు మ్యారేజీలతో రెండో సంతానం అసాధ్యమవుతోంది
- ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో భారీగా పడిపోతున్న జననాల రేటు

సాక్షి ప్రతినిధి, అనంతపురం: ఒకప్పుడు వధూవరుల ఎంపికలో పెద్ద పట్టింపులు లేవు. ఇప్పుడేమో పట్టిపట్టి చూస్తున్నారు. జాతకాలు కలవాలి. చదువు, ఉద్యోగంలో అమ్మాయిల స్థాయిని చూస్తున్నారు. అన్నీ కుదిరినా జాతకం కుదరకపోతే చివరి నిమిషంలో సంబంధం రద్దు చేసుకుంటున్నారు. ఒకవేళ జాతకం కుదిరినా అబ్బాయి తరఫు ఆడపిల్లలు ఎక్కువ మంది ఉన్నా.. మంచి ఉద్యోగం ఉండి ఆస్తి లేకపోయినా అమ్మాయిలు ఒప్పుకోవడం లేదు. ఇలా రకరకాల సమస్యలతో 30 ఏళ్ల తర్వాత పెళ్లి చేసుకున్న జంటలు తదనంతరమూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తేలింది.

### ఏటా 55 వేలకు పైగా పెళ్లిళ్లు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏటా 55వేలకు పైగా పెళ్లిళ్లు జరుగుతుండగా.. అందులో 30 శాతం లేటు మ్యారేజీలే. ఇందులో ఎక్కువగా స్థాయికి తగ్గట్టు సంబంధాలు కుదరకపోవడమే. అన్నిటికీ మించి లేటు మ్యారేజీల కారణంగా హార్మోన్ల సమతుల్యత లోపించి రకరకాల గర్భకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారు. మగవాళ్లలో సైతం ఉద్యోగంలో ఒత్తిళ్ల కారణంగా యుక్తవయసులోనే డయాబెటిక్, హైపర్‌టెన్షన్ సమస్యలు ఎదుర్కొని లైంగిక సమస్యలతో సంతానానికి నోచుకోలేకపోతున్నారు.

### అసలే సమస్యలు.. ఆపై గ్యాప్

పెళ్లిళ్లు కావడమే జాప్యం జరుగుతూ ఉంటే వీరిలో 70 శాతం మంది వెంటనే బిడ్డలు పుట్టకుండా ఓరల్‌పిల్స్ తీసుకుంటున్నట్టు వైద్యులు చెబుతున్నారు. దీంతో 40 ఏళ్లు సమీపిస్తున్న వేళ తొలి కాన్పు అవుతోంది.


- ఇక రెండో కాన్పునకు అవకాశమే లేకుండా పోతోంది. ఈ కారణాలతో జిల్లాలో జనన రేటు గణనీయంగా పడిపోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఒక జంట సగటున ఇద్దరిని కనాలి..అలాంటి ఈ రేషియో 1.7కు పడిపోయింది. ఇది భవిష్యత్తులో ఇబ్బందికరంగా మారే ప్రమాదముంది.

| | |
|---|---|
| అనంతపురం జిల్లా జనాభా | 22,31,890 |
| శ్రీసత్యసాయి జిల్లా జనాభా | 18,05,498 |
| ఉమ్మడి జిల్లాలో ఏటా సగటున పెళ్లిళ్లు | 55,000 |
| ఇందులో లేటు మ్యారేజీలు | 15,000 వరకు |
| లేటు మ్యారేజీ వల్ల బిడ్డలు కలగని వారు | 14 శాతం |
| ఒక బిడ్డకే పరిమితమవుతున్న వారు | 46 శాతం |
| ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం జననాల రేటు | 1.7 |

### రెండో బిడ్డకు ఇబ్బంది



28 ఏళ్ల లోపు పిల్లలు పుట్టడం పూర్తి కావాలి. కానీ పెళ్లే 30 ఏళ్ల తర్వాత అంటే మొదటి బిడ్డకే ఆగిపోవాల్సి వస్తుంది. చాలామంది పెళ్లవగానే రెండుమూడేళ్లు బిడ్డలు పుట్టకుండా జాగ్రత్తలు పడుతున్నారు. వివాహం లేటు వయసులో చేసుకోవడం వల్ల ఫెర్టిలిటీ (సంతానోత్పత్తి)లో సమస్యలు తలెత్తుతున్నాయి. యుక్తవయసులో పెళ్లి చేసుకుంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డలు పుట్టే అవకాశం ఉంది. – డాక్టర్ వినూత్న, గైనకాలజిస్ట్



### విలాస జీవితం.. జాతకాల పిచ్చి



బాగా డబ్బుండాలి.. ప్యాకేజీ ఉండాలి.. విలాసవంతమైన జీవితం.. ఇవన్నీ ఇప్పుడు కీలకమయ్యాయి. వీటికి తోడు జాతకాల పిచ్చి ఎక్కువైంది. ఇవన్నీ సరిపోయే అబ్బాయి లేదా అమ్మాయి కావాలంటే ఏళ్ల తరబడి వెతకాల్సిందే. దీంతో వివాహం తీవ్ర జాప్యం అవుతోంది. జీవితంలో సెటిల్ కావడం అనే అర్థమే మారిపోయింది. – సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగి

## సాయిసేవలో సాయిపల్లవి



ప్రశాంతి నిలయంలో సినీ నటి సాయిపల్లవి

ప్రశాంతి నిలయం: సినీ నటి సాయిపల్లవి శుక్రవారం సత్యసాయి సన్నిధిలో గడిపారు. రోడ్డుమార్గంలో ప్రశాంతి నిలయం చేరుకున్న ఆమెకు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె సాయికుల్వంత్ సభామందిరంలోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె ప్రశాంతి నిలయంలోని పలు ఆలయాలను దర్శించుకున్నారు.

## ఎస్కేయూ డిగ్రీ పరీక్షలు వాయిదా



అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో జూన్ 5 నుంచి నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షలు వాయిదా వేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీరాములు నాయక్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పీజీ కోర్సు ప్రవేశపరీక్ష షెడ్యూల్ ఇదే సమయంలో ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వాయిదా వేయాలని ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారన్నారు. జూన్ 5 నుంచి జరగాల్సిన పరీక్షలు అదే నెల 15 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ ఐదో సెమిస్టర్ రెగ్యులర్, ఆరో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 15 నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు.

# టీడీపీ, జనసేన నాయకుల రౌడీయిజం



ఫ్లెక్సీలను చింపడానికి ప్రయత్నిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు



వైఎస్సార్‌సీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

- వైఎస్సార్ సీపీ ఫ్లెక్సీలు చింపి కవ్వింపులు
- హిందూపురంలో ఉద్రిక్తత

హిందూపురం: టీడీపీ, జనసేన నాయకులు పట్టణంలో రౌడీయిజానికి దిగారు. శుక్రవారం రాత్రి స్థానిక రహమత్‌పురం సర్కిల్ వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపివేసి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. 'చూసుకుందాం రండి' అంటూ సవాళ్లు విసిరారు. దీంతో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పెత్తందారుల పక్షాన నిలిచి పేదలపై దాడి చేస్తుండగా.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అడ్డుకుంటున్నట్లు ఉన్న ఫ్లెక్సీలను వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టణ కూడలిలో ఏర్పాటు చేశారు. దీంతో టీడీపీ నాయకులు రమేష్, రఘు, దాదు, అశోక్‌తో పాటు జనసేన నాయకులు ఆకుల ఉమేష్, శేఖర్, చక్రి మరికొంత మంది గొడవకు దిగారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కూడా అక్కడికి చేరుకోవడంతో వాగ్వాదం మొదలైంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అందరికీ సర్దిచెబుతుండగానే.. టీడీపీ, జనసేన నాయకులు కేకలు వేస్తూ ఘర్షణ వాతావరణం సృష్టించారు. అందరూ చూస్తుండగానే ఫ్లెక్సీలు చించి విసిరివేశారు. వారిని వారిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులను పక్కకు తోసేశారు. దీంతో పోలీసులు.. జనసేన, టీడీపీ నాయకులను అరెస్ట్ చేసి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గొడవలకు దిగిన టీడీపీ, జనసేన నాయకులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, నాయకులు లతీఫ్, కట్లబాషా, కౌన్సిలర్ అయూబ్, ఖలీల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలిచి వారిని కాచుకున్నట్లుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వీరికి ఎందుకు కడుపు మంట అని ప్రశ్నించారు. ప్రశాంతమైన హిందూపురంలో రౌడీయిజం, ఘర్షణలకు దిగి భయభ్రాంతులు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీన్ని సహించబోమని, ప్రజల పక్షాన నిలిచి పోరాడతామని స్పష్టం చేశారు.

## 2న మెగా జాబ్‌మేళా

అనంతపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ రెండో తేదీన ఉరవకొండ మహాత్మా డిగ్రీ కళాశాలలో 12 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఎం.గౌతమి శుక్రవారం ఆవిష్కరించారు. పది, ఇంటర్మీడియెట్, డిప్లామా, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పీజీ చదివి, 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు జీతభత్యాలు ఉంటాయని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు రెండో తేదీ నేరుగా బయోడేటా, సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 90100 39901, 80967 63970, 83175 20929 నంబర్లలో సంప్రదించాలన్నారు.

# దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికీ సీటు

- అవసరమైతే డిగ్రీ కళాశాలల్లో అదనపు సీట్లు
- ఆర్జేడీ నాగలింగారెడ్డి



మడకశిర డిగ్రీ కళాశాలలో అధ్యాపకులతో మాట్లాడుతున్న నాగలింగారెడ్డి

మడకశిర: జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికీ సీటు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నత విద్య ఆర్జేడీ నాగలింగారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మడకశిరలోని ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అధ్యాపకుల హాజరు పట్టిక, బయోమెట్రిక్ నమోదు, టీచింగ్ డైరీలతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమావేశమై అడ్మిషన్లపై సమీక్షించారు. ఈ సంవత్సరం ప్రవేశాల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు, బోధన తీరుపై గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలన్నారు. అన్ని కోర్సుల్లో సీట్లు భర్తీ అయ్యే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అదనపు సీట్లు కేటాయించడానికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'నాడు-నేడు' పనుల పూర్తికి చర్యలు



అగళి ఎమ్మార్సీలో పాఠ్య పుస్తకాలను పరిశీలిస్తున్న డీఈఓ మీనాక్షి

మడకశిర(అగళి): జిల్లా వ్యాప్తంగా రెండో విడత 'నాడు–నేడు' పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు డీఈఓ మీనాక్షి తెలిపారు. శుక్రవారం ఆమె అగళి ఎమ్మార్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మార్సీలో భద్రపరచిన పాఠ్య పుస్తకాలను పరిశీలించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకూ సరఫరా చేసిన పాఠ్య పుస్తకాల సంఖ్య, అలాగే విద్యాకానుక కిట్ల గురించి ఆరా తీశారు. ఆ తర్వాత మండలంలో జరుగుతున్న రెండో విడత 'నాడు–నేడు' పనుల ప్రగతిపై పాఠశాలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నాసిరకంగా పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్షలో స్థానిక ఎంఈఓ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

50% OFFER మే-27, 28, 29 3 DAYS ONLY
S.I/P.C/RRB/SSC/J.L/D.L
సచివాలయం - గ్రూప్స్-II, III, IV
అన్ని సబ్జెక్టులలకు అత్యంత అనుభవం కల 'స్టేట్ ఫేమ్' ఫ్యాకల్టీలచే కోచింగ్
RMC Opp: నందిని హోటల్, సప్తగిరి సర్కిల్, ATP.
9642739156, 8341890325



మర్రిమాను విశిష్టత, ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న కలెక్టర్, అధికారులు

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి

- తిమ్మమ్మ మర్రిమాను వద్ద సౌకర్యాల కల్పన
- కలెక్టర్ అరుణ్‌బాబు వెల్లడి

ఎన్‌పీకుంట: జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని గూటిబైలు గ్రామంలోని తిమ్మమ్మమర్రిమానును సందర్శించారు. తిమ్మమాంబ, బాలవీరయ్యలకు ప్రత్యేక పూజలు చేశారు. తిమ్మమాంబ ఘాట్‌వద్ద ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా అతిథి గృహాన్ని పరిశీలించి స్థానిక సర్పంచ్ విష్ణుమూర్తితో మాట్లాడారు. సమస్యలపై ఆరా తీశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిమ్మమ్మమర్రిమాను వద్ద మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తీసుకురావాలని, భక్తులు, పర్యాటకులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు స్థానిక సర్పంచ్ తిమ్మమాంబ ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్‌కు స్వాగతం పలికి సత్కరించారు. మర్రిమాను విశిష్టతను, ఆలయ చరిత్రను టూరిజం గైడ్ మనోహర్ వివరించారు. కార్యక్రమంలో పర్యాటకశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, కదిరి ఆర్డీఓ రాఘవేంద్ర, తహసీల్దార్ రవినాయక్, ఎంపీడీఓ ఆదినారాయణ, ఎంఈఓ గోపాల్ నాయక్, అటవీశాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు వెంకట నారాయణ, కేశవ, శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

కదిరి అర్బన్: 'నవరత్నాలు– అందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలన్నీ వేగవంతం చేసి జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న జగనన్న కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలన్నీ జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. కాలనీలో 977 ఇళ్లు మంజూరు కాగా, 135 మాత్రమే పూర్తయ్యాయని, మిగతా ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా లబ్ధిదారులను అవగాహన కలిపించాలన్నారు. లేఅవుట్‌లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ చంద్రమౌళిరెడ్డి, ఆర్డీఓ రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు ఉన్నారు.



ఇళ్ల నిర్మాణాల ప్రగతిని తెలుసుకుంటున్న కలెక్టర్ అరుణ్‌బాబు

### గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించాలి

గాండ్లపెంట: ఆరోగ్య సమస్యలతో వచ్చే గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. మందుల గదిని పరిశీలించి స్టాకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపీ వివరాలు, ఆస్పత్రిలో చేసిన ప్రసవాల సంఖ్య, మందుల నిల్వ గురించి డాక్టర్ బాబా ఫక్రుద్దీన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య మరింత పెంచాలని, రోగులు, గర్భవతులకు ప్రభుత్వం అందించే సేవలను తెలియజేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్‌వీ కృష్ణారెడ్డి, తహసీల్దార్ రవి, ఎంపీడీఓ అంజినప్ప, సూపర్‌వైజర్ ఉపేంద్రారెడ్డి, సీనియర్ సహాయకుడు ఫైరోజ్ ఉన్నారు.



# పనులు వేగవంతం చేయాలి


గొల్లహట్టిలో నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న జేసీ చేతన్

**రొళ్ల:** ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ చేతన్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని హొట్టేబెట్ట, రొళ్లగొల్లహట్టి, అలుపనపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. అలాగే రత్నగిరి సచివాలయం, రొళ్ల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. నాడు-నేడు కింద మంజూరైన వంటగది, మరుగుదొడ్లు, ప్రహరీ ఇతరాత్ర పనుల సకాలంలో పూర్తి చేయించాలని ఆదేశించారు. అలాగే సచివాలయం ద్వారా అందుతున్న ఈ-సర్వీసెస్‌పై ఆరా తీశారు. రికార్డుపరంగా భూ సమస్యలు ఏమైనా ఉంటే సకాలంలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హసీనాసుల్తానా, ఎంఈఓ శ్రీధర్, ఆర్‌ఐ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 9 మందిపై కేసు నమోదు

**సోమందేపల్లి:** మండల కేంద్రమైన సోమందేపల్లిలోని షిర్డినగర్‌కు చెందిన గౌతమి ఇంటిపై దాడి చేసిన కేసులో 9 మందిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. పందుల పెంపకం దారులైన రవి, బాలస్వామి గురువారం రాత్రి గొడవ పడుతుండగా సర్ది చెప్పిన తన భర్త గంగయ్య, బావ నాగరాజులు బాలస్వామికి అనుకూలంగా మాట్లాడలేదన్న కక్షతో మారుతీ మరో 8 మందితో కలసి ఇంటిపై దాడి చేసినట్లు బాధితురాలు తెలిపారు. ఆటో, ఇంటిలో సామగ్రి ధ్వంసం చేసి తన భర్త, బావ కనిపిస్తే చంపుతామని బెదిరించినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## 30 నుంచి 'అనంత'లో ఆర్‌టీఐ క్యాంప్ కోర్టు

**అనంతపురం అర్బన్:** సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) క్యాంపు కోర్టును రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ హరిప్రసాద్‌రెడ్డి ఈనెల 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు అనంతపురంలో నిర్వహించనున్నట్లు ఆ శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ సమాచారం ఇచ్చారని డీపీఆర్‌ఓ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన దరఖాస్తుదారులకు ఆ శాఖ ఇప్పటికే నోటీసులు పంపించినట్లు పేర్కొన్నారు.

# పడిలేచిన కెరటం.. రామయ్య!

పేదరికం చదువుకు అడ్డుకాదని నిరూపించారు మొగలి రామయ్య. నా అనే వారంతా దూరమై.. పేదరికం వెక్కిరిస్తున్నా.. చదువునే ఆయుధంగా చేసుకొని ఉన్నతస్థాయికి చేరుకున్నారు. శాస్త్రవేత్తగా పనిచేస్తున్నా ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందంటూ తన పయనాన్ని సాగిస్తున్నారు.

- కష్టాల కడలి నుంచి ఉన్నతస్థాయికి..
- తల్లిదండ్రులు లేకపోయినా శాస్త్రవేత్తగా ఎదిగిన వైనం
- రెండు స్వర్ణాలతో అందరికీ ఆదర్శం
- పేదరికం చదువుకు అడ్డుకాదంటున్న రామయ్య

సక్సెస్ స్టోరీ


న్యూఢిల్లీలో జరిగిన 61వ కాన్వొకేషన్‌లో భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ చేతుల మీదుగా స్వర్ణ పతకం అందుకుంటున్న మొగలి రామయ్య (ఫైల్)


స్వర్ణపతకం, ప్రశంసాపత్రంతో శాస్త్రవేత్త మొగలి రామయ్య

**కళ్యాణదుర్గం:** చదవాలన్న పట్టుదల ఉంటే చాలు ఉన్నతస్థాయికి చేరవచ్చని ఇప్పటికే ఎంతో మంది నిరూపించారు. ఆ కోవలోకే వస్తారు కేవీకేలో కీటక విభాగం శాస్త్రవేత్తగా పనిచేస్తున్న మొగళి రామయ్య. ఆయనది వైఎస్సార్ జిల్లా చాపాడు మండలంలోని పల్లవోలు అనే ఒక చిన్న గ్రామం. తల్లిదండ్రులు మొగలి సావిత్రి, రామాంజినేయులు. వారిని చూసిన జ్ఞాపకమైనా అతనికి మిగల్లేదు. అనారోగ్యంతో ఇరువురూ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయినా రామయ్య జేజి (అవ్వ) బాల గురమ్మ మాత్రం మనవడికి అండగా నిలిచింది. పశువుల పేడ సేకరించి పిడకలు చేసేది. రాలిన వేపకాయలు గంప నిండా ఏరుకుని అమ్మేది. వచ్చిన అరకొరా చిల్లరతో జీవనం సాగించేవారు. జేజితో పాటు తను ఎంతో ప్రేమించే అక్షరాలు కూడా రామయ్యను ఉన్నత స్థాయిలో నిలబెట్టాయి. రామయ్యకు చదువంటే చచ్చేంత ఇష్టం. ఎంత కష్టం వచ్చినా చదువును మాత్రం వీడలేదు.

**గురువుల ప్రోత్సాహంతోనే...**

రామయ్య 1 నుంచి 5వ తరగతి వరకు తన సొంత గ్రామమైన పల్లవోలు ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ఆ తరువాత 6 నుంచి 10 వరకు మండల కేంద్రమైన చాపాడులోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివారు. ఇంతలో రామయ్య జేజీ గుర్రమ్మకు వయసు మీద పడటంతో ఆమెకు పనిచేయడం కష్టమైంది. రామయ్య తన చదువు పదో తరగతితో ఆగిపోతుందేమోనని అనుకున్నారు. ఇదే సమయంలో హైస్కూల్లో పాఠాలు చెప్పిన రమణయ్య అనే మాస్టర్ రామయ్య ఇంటికొచ్చారు. తన జేజీతో మీ వాడు గొప్పవాడు అవుతాడు, కచ్చితంగా చదివించు, నేను తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**వ్యవసాయంపై మక్కువ..**

రామయ్యకు వ్యవసాయ రంగంపై మీద ఉన్న ఆసక్తిని గమనించిన రమణయ్య మాస్టారు రూ.300తో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కోసం దరఖాస్తు చేయించారు. అనుకున్నట్లే రామయ్యకు వైఎస్సార్ జిల్లా ఊటుకూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో సీటు వచ్చింది. ఇక అక్కడ నుంచి రామయ్య వెనక్కి తిరిగి చూడలేదు. ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చినా పట్టుదలతో బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశారు. బీఎస్సీ చదువుతుండగానే జేఆర్‌ఎఫ్ (అవార్డింగ్ ఆఫ్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్) పరీక్ష రాశారు. తాను చదివే కళాశాల పెట్టినప్పటి నుంచి జేఆర్‌ఎఫ్‌కు ఎవరూ క్వాలిఫై కూడా కాలేదు. ఇందులో రామయ్యకు 12వ ర్యాంక్ వచ్చింది. తాను చదివిన కళాశాలకే ఉన్నతమైన గౌరవాన్ని తెచ్చి పెట్టారాయన.

**అగ్రిసెట్‌లో స్టేట్ 2వ ర్యాంకు..**

పాలిటెక్నిక్ చదివే సమయంలో కిరణ్‌కుమార్ అనే అధ్యాపకుడు కీటక శాస్త్రాన్ని బోధించేవారు. రామయ్య ఆసక్తిని గమనించి అగ్రిసెట్‌ను రాయించారు. అగ్రిసెట్‌లో స్టేట్ 2వ ర్యాంకు సాధించారు రామయ్య. కోరుకున్న విధంగానే తిరుపతి ఎస్వీ అగ్రికల్చర్ కాలేజీలో బీఎస్సీ (అగ్రికల్చర్) సీటు వచ్చింది. ఆ సమయంలో రామయ్య జీవితంలో అనుకోని విషాదం ఎదురైంది. తనకున్న ఏకైక ఆదరువు తన జేజీ తన నుంచి శాశ్వతంగా దూరమైంది. అంత దుఃఖంలోనూ తను ప్రేమించిన చదువును మాత్రం వదల్లేదు. అప్పటి నుంచి కిరణ్‌కుమార్ మాస్టారే రామయ్యకు అన్నీ తానయ్యారు. బీఎస్సీ పూర్తి చేసే క్రమంలో ఢిల్లీలో కీటకశాస్త్రం చదువుతున్న రాజశేఖర్‌ను కిరణ్‌కుమార్ మాస్టారు పరిచయం చేశారు. ఆ పరిచయం పైచదువులకు ఎంతగానో ఉపయోగపడింది.

**కేవీకేలో శాస్త్రవేత్తగా బాధ్యతలు..**

తిరుపతిలో బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశాక ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ (పీజేటీఎస్ఏయూ)లో రామయ్య ఎమ్మెస్సీ అగ్రికల్చర్ చదివారు. అప్పటి నుంచి తనకు వచ్చే ఫెలోషిప్‌తోనే ఎమ్మెస్సీ పూర్తిచేశారు. ఆ తర్వాత వెంటనే జరిగిన నియామకాల్లో రామయ్యకు శాస్త్రవేత్తగా అవకాశం లభించింది. నేరుగా కళ్యాణదుర్గం కేవీకేలో కీటకశాస్త్ర శాస్త్రవేత్తగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అంతటితో ఆగకుండా దేశంలోని అత్యున్నత సంస్థ ఐసీఏఆర్ - ఐఏఆర్‌ఐ న్యూఢిల్లీలో సీటు సంపాదించి ప్రొఫెసర్లు డెబ్జానిడే, నరేష్ సహకారంతో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

**ఒకేసారి రెండు స్వర్ణాలు..**

ఇటీవల ఢిల్లీలో జరిగిన భారత వ్యవసాయ పరిశోధన సంస్థ 61వ కాన్వొకేషన్‌లో రామయ్య భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధనకర్, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ చేతుల మీదుగా రెండు స్వర్ణ పతకాలను అందుకున్నారు. ఒకటి కీటకశాస్త్ర విభాగంలో, మరొకటి ఆ యూనివర్సిటీ టాపర్‌గా అందుకోవడం గమనార్హం. ప్రస్తుతం రామయ్య... ఐసీఏఆర్ నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్‌లో ఉన్నారు. శిక్షణ పూర్తికాగానే మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్‌లో మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ ఐసీఏఆర్ సైంటిస్టుగా బాధ్యతలు చేపట్టనున్నారు.

### చదువుకు పేదరికం అడ్డుకాదు

రైతులు సులభమైన పద్ధతుల్లో వ్యవసాయం చేసేలా కొత్త ఆవిష్కరణలు చేసేందుకు కృషి చేస్తున్నాను. చిన్నప్పటి నుంచి ఇంతటి స్థాయికి ఎదిగేలా కృషి చేసింది నా గురువులే. పదో తరగతిలో చదువు మానేస్తానేమోనన్న భయంతో ఉన్న నన్ను గురువులు ఈ స్థానంలో నిలబెట్టారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింతగా కష్టపడి మంచిపేరు తెచ్చుకుంటా. పేదరికం చదువుకు అడ్డుకాదు...ప్రతి ఒక్కరూ ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి.

– మొగలి రామయ్య, కీటకశాస్త్రం శాస్త్రవేత్త




ATHER

WALK-IN FOR INTERVEIW

LOCATION : ANANTAPUR

**SALES MANAGER**
Degree / Diploma
Min 8 Years Experience Managing Sales.

**SALES EXECUTIVE**
Degree / Diploma
Sales Experience in Automobiles or retail sales experience.

**SERVICE MANAGER**
Degree / Diploma
Min 5 Years Experience.

**SERVICE ADVISOR**
Degree/Diploma
Min 2 Years Experience.

**SERVICE TECHNICIAN**
Diploma / ITI Freshers/ Related Experience.

**CUSTOMER RELATION MANAGER**
Degree/ Diploma
Experience in customer handling.

**CUSTOMER RELATION EXECUTIVE**
Degree/Diploma
Freshers/Experienced in telecalling.

**ACCOUNTS & BACKOFFICE**
Freshers/Experienced with relevant experience in Accounts and Data Entry.

**WALK-IN FOR INTERVIEW**
Venue : D.No.6-2-425-2, S.V.Nivas (Behind Narayana School), Kovur Nagar Extension, ANANTAPUR- 515001

**AMIGOS MOBILITY PVT. LTD.**
Email : AmigosMobility@gmail.com
Phone : +91 99896 92777

Date : 29-05-2023 (MON) to 31-05-2023 (WED), Time : 10:00 AM to 5:00 PM



సాక్షి క్లాసిఫైడ్స్

**EDUCATION**

**POLYTECHNIC ADMISSIONS**
■ పాలీసెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో క్వాలిఫై అయిన స్టూడెంట్స్‌కి పాలిటెక్నిక్ కోర్స్ నందు ఫ్రీ ఎడ్యుకేషన్ + ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర॥ జి.మురళీ, 9030661651, ATP. [A-745504]

**DMLT ADMISSIONS**
■ DMLT (Lab Technician) - 2 years. Paramedical Course. Eligible: Any Inter. SEEDS COLLEGE, ATP. Cell: 9440255034, 8897761840. [A-745511]

**PARAMEDICAL**
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1418]

**REAL ESTATE**

**భూమి అమ్మబడును**
■ వెంచర్స్‌కు మరియు వ్యవసాయ భూమి అమ్మబడును. మరియు డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. 5 ఎకరాలు + 2 ఎకరాలు + 55 ఎకరాలు. Contact : 9133294645. [A-745508]

**PLOTS FOR SALE**
■ కియా ఫ్యాక్టరీ దగ్గర, శ్రీనివాసపురం నందు, అహుడా + రెరా అప్రూవల్‌తో అన్ని వసతులతో లగ్జరీ రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు కలవు. సెల్: 9100942788, 9490621199. [A-745417]

**లీజుకు ఇవ్వబడును**
■ ATP, రాప్తాడు హైవే సమీపములో 23 ఎకరములు విస్తీర్ణము కల్గిన తోట, దానిమ్మ అన్ని రకాల పంటలకు అనుకూలమైనది లీజుకు కలదు. Contact: 9440270324, 7075017431. [A-795]

**LAND FOR SALE**
■ అనంతపురం గార్లదిన్నె మం॥, కల్లూరు (NH.7 1.Km) 7.56 ఎకరములు మరియు హిందూపురం TIDCO అపార్ట్‌మెంట్స్ ఎదురుగా Road Bit 3.32 ఎకరాలు అమ్మబడును. 9343510635, 9493640270. [C-785757]

**HOUSE FOR SALE**
■ అనంతపురం టౌన్ S.K. యూనివర్సిటీ రోడ్డులో శిల్పా లేపాక్షి కాలనీ ప్రక్కన ఉన్న శ్రీ కృష్ణా బృందావన్ కాలనీలో 3 సెంట్లలో గ్రౌండ్ ఫ్లోర్ నందు 2 Bed Rooms with Wooden Work, 1st Floor నందు Single Bed Room West facing with Compound wall and Grill గల ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. No Brokers, Only Genuine Persons. Contact No: 8978988404. [A-6107]

**SERVICES**

**SUMMER SOLAR OFFER**
■ 25 years warranty తో Solar Install చేసుకోండి. మీ Power Bill ను Zero చేసుకోండి. సెల్: 89390 94841, 81795 85242. [A-826]

**WANTED**
■ Wanted Typewriting (English & Telugu) qualified Female faculty to work in a Type Institute. Preferable Qualified from Taj T/W Inst. 9392250279. [A-745503]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 9000408325 [G-786353]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221302]

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్ట్స్ చూసి కొత్తరికార్ట్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 7730899503 [G-587]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786357]

■ Opportunity for Female Managers with good pay in Naturals Salon, Sai Nagar, Anantapuram. Contact : 8096000222. [C-784746]

■ బెంగుళూరు బాణసవాడిలో ఇంట్లో వంట పని ఇంటి పని వెజ్ & నాన్ వెజ్ చేయుటకు మహిళ కావలెను. జీతం: 13,000, ఉచిత భోజనం+వసతి కలదు. ఫోన్.9902817655. [C-785761]

■ PROలు కావలెను. అనంతపురం నగరం లోని ఇనిస్టిట్యూట్‌కి అనంతపురం జిల్లా అంతటా PROలు కావలెను. 9440748849 [G-7080]

■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి మాత్రమే ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Man Power & Security. Cont : 7032610569, 7093125169. [NA-5635]

■ డైరెక్ట్ జాబ్ 18-50 సం.ల మహిళలు/మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+భోజనం+ జీతం: 16000-30000 వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్: 7799087387. [H-781493]

■ ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ నందు పనిచేయుటకు అనంతపురం, కడప, తిరుపతి జిల్లాల యందు ఫీల్డ్ ఆఫీసర్స్ & బ్రాంచ్ మేనేజర్స్ కావలెను. (Ex.Servicemen Preferable), ✆ 6369898268. [T-1148514]

■ అనంతపురం జిల్లా గార్లదిన్నెలో ఉన్న ఎడ్యుకేషనల్ సర్వీస్ Officeలో టెలికాలర్స్‌గా Work చేయడానికి Females కావలెను. సంప్ర॥ సెల్ : 7675099725. [A-88]

■ ATP టౌన్, ప్రముఖ లాడ్జ్ నందు పని చేయుటకు రూమ్ బాయ్స్ (యువకులు) అర్జెంటుగా కావలెను. మంచి జీతం ఇవ్వబడును. Ph: 08554-255522. సెల్: 7416370933. [A-745510]

■ అనంతపురంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ఆసక్తికలవారు adminatp@mahathiinfradevelopers.com కు మెయిల్ ద్వారా CV ని పంపండి. [A-829]

■ WANTED FEMALE candidate for receptionist and pharmacist position with good communication skills at Reputed Ayurveda Hospital, Anantapur. 9440785957 [A-7544]

■ అనంతపురం జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 14,000 నుండి 27,000. పెట్రోల్ + రీఛార్జ్ అలవెన్స్ సౌకర్యం కలదు. Q: 10th. క్లాస్. సంప్రదించండి : వరుణ్‌కుమార్ (H.R), సెల్: 7989274184, 8074091675. delhivery.com [A-745509]

■ ప్రముఖ కంపెనీలో ఎర్రచందనం ఫామ్ ల్యాండ్స్ ప్రాజెక్ట్ మార్కెటింగ్ చేయుటకు లీడర్స్ కావలెను. మంచి కమీషన్, కార్ ఫండ్, హౌస్ ఫండ్, మంచి హోదా, ఇన్సెంటివ్స్ అలవెన్స్‌లు ఇవ్వబడును. మా ప్రాజెక్ట్స్ ప్రకాశం, నెల్లూరు జిల్లా దగ్గరలో. 8367587799 [G-78]

■ ప్రముఖ మా సంస్థ 100 ఎకరాల Site నందు మార్కెటింగ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. ఫిక్స్డ్ సాలరీ రూ. 12000/- (రూము+భోజనము ఫ్రీ) చదువు 10th to any డిగ్రీ, వయసు 18 to 28సం॥ కన్సల్టెన్సీ కాదు. ఫోన్ : 9966348645 [HA.93483]

**గమనిక**
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## ఇంటర్ పరీక్షలకు 685 మంది గైర్హాజరు

**రాప్తాడురూరల్:** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన గణితం-1ఏ, బాటనీ-1, సివిక్స్-1, గణితం-2ఏ, బాటనీ-2, సివిక్స్-2 పరీక్షలకు 685 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉదయం 77 కేంద్రాల్లో జరిగిన మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు 11,492 మంది విద్యార్థులకుగాను 11,034 మంది హాజరయ్యారు. 458 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 77 కేంద్రాల్లో జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,551 మంది విద్యార్థులకు గాను 5,324 మంది హాజరయ్యారు. 227 మంది గైర్హాజరయ్యారు.

## ఎంటెక్ ఫలితాలు విడుదల

**అనంతపురం:** జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలో నిర్వహించిన ఎంటెక్ ఒకటో సెమిస్టర్ (ఆర్-21) రెగ్యులర్, సప్లిమెంటరీ , ఎంటెక్ ఒకటో సెమిస్టర్ (ఆర్-17), రెండో సెమిస్టర్ (ఆర్-21) సప్లిమెంటరీ ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ఈ.కేశవరెడ్డి , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ బి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. పరీక్ష ఫలితాలకు http:// jntuaresults. ac. in వెబ్‌సైట్ చూడాలన్నారు.

## నేడు ఎంఎస్ఎంఈ సమస్యలపై వర్క్‌షాప్

**అనంతపురం టౌన్:** ఎంఎస్ఎంఈల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గలను చూపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈల నిర్వాహకులకు కర్నూలు పట్టణ కేంద్రంలోని ఏ క్యాంప్ దగ్గర ఉద్యాభవన్‌లో శనివారం 10 గంటలకు వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంఎస్ఎంఈల నిర్వాహకులు పాల్గొని క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఉమ్మడి జిల్లా ఎంఎస్ఎంఈల నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అటవీ అభివృద్ధికి భూములు గుర్తించాలి


మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు, చిత్రంలో జేసీ

**పుట్టపర్తి అర్బన్:** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల కోసం అటవీ భూములు తీసుకున్న నేపథ్యంలో పరిహారంగా ఇవ్వడానికి అవసరమైన భూములు గుర్తించాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ చేతన్‌తో కలిసి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో అటవీ భూముల అభివృద్ధిపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ విస్తీర్ణం మరింత పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే అభివృద్ధి కార్యక్రమాల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో అటవీ భూములు సేకరించినా, ఆ మేరకు ఇతర భూముల్లో అటవీ ప్రాంతాన్ని విస్తరింపజేస్తామన్నారు. భూ సేకరణ అంశంలోనూ తొలుత జిల్లాలోని ప్రాజెక్టుల కోసం ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాత జెన్‌కోకు సంబంధించిన ప్రాజెక్టులకు భూములు కేటాయించాలన్నారు. భూ సేకరణ త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్, ఎన్‌హెచ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# పెయింటర్ దారుణ హత్య


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం

**ధర్మవరం అర్బన్:** పట్టణంలోని సిద్దయ్యగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ పక్కన ఓ పెయింటర్‌ను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్లతో దారుణంగా హత్య చేశారు. వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం వివరాల మేరకు... అనంతపురానికి చెందిన సాకే ఓబిలేసు, ముత్యాలమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. సాకే నవీన్ (23), సాకే సాయి పెయింటింగ్ పనులు చేసుకుంటూ ఒకటిన్నర సంవత్సరం క్రితం ధర్మవరానికి వలస వచ్చారు. ధర్మవరంలో పెయింటింగ్ పనులు చేసుకుంటూ అన్నదమ్ములు మద్యానికి బానిసయ్యారు. శుక్రవారం రాత్రి సాకే నవీన్, తమ్ముడు సాయితో పాటు మరి కొంతమంది మద్యం తాగి గొడవ పడ్డారు. గుర్తు తెలియని వ్యక్తులు సాకే నవీన్‌ను బండరాళ్లతో మోది హత్య చేశారు. స్థానికుల సమాచారం మేరకు వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం ఘటనా స్థలానికి చేరుకుని నవీన్ మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని తమ్ముడు సాకే సాయిని విచారించారు. ధర్మవరంలోని కేతిరెడ్డికాలనీలో ఉంటున్న మృతుని బంధువులకు సమాచారం అందించారు. మృతుని బంధువులు వచ్చి మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. సాకే నవీన్‌కు గతంలోనే గంగోత్రి అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుని రెండేళ్ల క్రితమే వదిలేసినట్లు బంధువులు తెలిపారు. వారికి రెండేళ్ల కుమారుడు ఉన్నారు. సాకే నవీన్‌ను ఎవరు హత్య చేశారు? తదితర వివరాలను మృతుడి తమ్ముడు ద్వారా తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు సీఐ కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# పోలీస్ సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి, గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ

- ఎస్పీ మాధవ రెడ్డి

**కొత్తచెరువు:** విధుల్లో నిర్లక్ష్యంగా ఉండేవారిపై చర్యలు తీసుకోవడంతో పాటు నిబద్ధతతో పని చేసే పోలీసుల సంక్షేమానికి అంతే ప్రాధాన్యం ఇస్తామని ఎస్పీ ఎస్వీ మాధవ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏఆర్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోంగార్డులు, పుట్టపర్తి అర్బన్, రూరల్, పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో పోలీసులకు ఫిట్‌నెస్ కూడా చాలా ముఖ్యమన్నారు. అందువల్లే తరచూ పరేడ్ నిర్వహిస్తుంటామన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో నైపుణ్యాలను మెరుగు పర్చుకునేందుకు కూడా పరేడ్ ఉపయోగపడుతుందన్నారు. నెలలో కనీసం రెండు సార్లు అయినా పరేడ్‌లో పాల్గొనే విధంగా పోలీసులు దృష్టి సారించాలన్నారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడి కూడకున్నదని, అందువల్ల సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒత్తిడి అధిగమించేందుకు వ్యాయామం చేయాలన్నారు. అనంతపురం జిల్లా పోలీసులకు పొందుతున్న సౌకర్యాలన్నింటినీ జిల్లా పోలీసులకూ అందేలా చూస్తామన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తననే సంప్రదిస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి.రామకృష్ణప్రసాద్, ఏఆర్ డీఎస్పీ విజయ్‌కుమార్, ఆర్‌ఐలు టైటాస్, శ్రీశైలం రెడ్డి, నారాయణ, ఆర్‌ఎస్‌ఐలు, ఏఆర్ సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

## ధర్మవరాన్ని ఆదర్శంగా నిలుపుతాం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- రూ.29.10 కోట్లతో చేపట్టనున్న రహదారి పనులకు భూమిపూజ


పనులను ప్రారంభిస్తున్న ఎంపీ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే, అహుడా చైర్మన్

**ధర్మవరం రూరల్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశీస్సులతో రూ.కోట్లు మంజూరవుతున్నాయని, అందువల్లే అభివృద్ధిలో ధర్మవరాన్ని ఆదర్శంగా నిలుపుతామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలోని ఎంఐజీ లేఅవుట్ నుంచి మరూరు వద్ద ఉన్న జాతీయ రహదారి వరకు రూ.29.10 కోట్లతో నిర్మించనున్న 80 అడుగుల తారు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం- హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు తదితరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాధవ్, ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ, ధర్మవరం- మరూరు సమీపంలోని జాతీయ రహదారికి మధ్య ఉన్న 126 ఎకరాల విస్తీర్ణంలో ఎంఐజీ లేఔట్( జగనన్న స్మార్ట్ టౌన్ షిప్)ను నిర్మిస్తున్నామన్నారు. మధ్య తరగతి ప్రజల సొంతింటి కల సాకారం కోసం ఏకంగా రూ.131 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక వసతులతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే జాతీయ రహదారి నుంచి ఎంఐజీ లేఅవుట్ వరకూ రూ.29.10 కోట్ల వ్యయంతో 80 అడుగుల తారురోడ్డు వేస్తున్నామన్నారు. ఆరు నెలల్లోపు రహదారిని నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఎంఐజీ లేఅవుట్ నిర్మాణంతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇటాచీతో మట్టిని తవ్వి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో 'అహుడా' ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈశ్వరయ్య, డీఈ సూర్యనారాయణ, వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, పట్టణ కౌన్సిలర్లు, ధర్మవరం మండలం ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**మడకశిరరూరల్:** మండల పరిధిలోని కోతులగుట్ట గ్రామానికి చెందిన ప్రభయ్య (22) అనే యువకుడు శుక్రవారం గ్రామ సమీపంలోని చింత చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. ప్రభయ్య బెంగళూరులోని ఓ ఫ్యాక్టరీలో పని చేస్తున్నారు. మూడు రోజుల క్రితం గ్రామానికి వచ్చారు. బెంగళూరులో తనకు పరిచయం అయిన అమ్మాయితో వివాహం చేయాలని తల్లిదండ్రులతో చెప్పారు. అయితే వివాహం చేయడానికి ఆర్థిక స్తోమత లేదని డబ్బులు జమ చేసుకొని ఘనంగా వివాహం చేస్తామని తల్లిదండ్రులు పేర్కొన్నారు. అయితే ప్రేమ విఫలమవుతుందేమోనన్న ఆందోళనతో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుమారుడు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుని తల్లి గంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.